క్లుప్తంగా

యువత అన్ని రంగాల్లో రాణించాలి



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న డీఎస్పీ

పాల్వంచరూరల్: ఆదివాసీ గిరిజన యువత చదువులతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీష్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చంద్రాలగూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్పీ పాల్గొని గిరిజన యువకులకు వాలీబాల్ కిట్లు, చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు అలవాటు కావొద్దన్నారు. సైబర్ నేరాల బారిన పడి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ బి.సురేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

పాల్వంచరూరల్: పాండురంగాపురం గ్రామంలో బీజేపీ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా శనివారం పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధికి సంబంధించిన ప్రచార కరపత్రాలను నాయకులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూక్యా సీతారాంనాయక్, బుడగం రవికుమార్, పానిశెట్టి వెంకటేశ్వర్లు, డి.రాజు, దాసరి రమేష్, లక్ష్మణ్‌రావు, నరేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుగా మారిన పాపకొల్లు గ్రామం



సీసీ రోడ్డుపై నిలిచిన వరద

జూలూరుపాడు: పాపకొల్లు గ్రామంలో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఏ కొద్దిపాటి వర్షం కురిసినా వరద సీసీ రోడ్లపై నిలిచి చెరువును తలిపిస్తోంది. మెయిన్ రోడ్డు కంటే అంతర్గత సీసీ రోడ్లు కిందకు ఉండటం, డ్రైనేజీలు లేకపోవడంతో వరద ఎటూ వెళ్లే పరిస్థితి లేదు. భీమ్లాతండా, పుల్లయ్యతండాలకు వెళ్లే సీసీ రోడ్లపై మోకాళ్ల లోతు నీళ్లు నిలుస్తుండటంతోపాటు, ఇళ్లలోకి చేరుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దోమలు, కీటకాలతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనుబంధాల పండుగ.. రాఖీ



ఇల్లెందు: సోదరికి పట్టు వస్త్రాలు అందజేస్తున్న దిండిగల రాజేందర్

అన్నా–చెల్లెలు, అక్కా–తమ్ముడు అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలు, పల్లెల్లో సందడి నెలకొంది. మహిళలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు అత్తగారింటి నుంచి పుట్టింటికి తరలిరావడంతో ఇళ్లు కళకళలాడాయి. సుదూర ప్రాంతాలకు సైతం వెళ్లి సోదరులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించుకొని తమ అనుబంధాన్ని పంచుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



టేకులపల్లి: కోయగూడెంలో ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న మహిళ



కొత్తగూడెంటౌన్: డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ, పోలీసులకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి



పాల్వంచరూరల్: కొత్వాలకు రాఖీ కడుతున్న గిరిజన మహిళ



సూపర్‌బజార్(కొత్తగూడెం): ఎమ్మెల్యే కూనంనేనికి రాఖీ కడుతున్న బహ్మకుమారి



జూలూరుపాడులో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు



కొత్తగూడెంటౌన్: జిల్లా జడ్జి పాటిల్ వసంత్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి



సోదరుడికి రాఖీ కడుతున్న సీడీపీఓ తార



సుజాతనగర్: సొసైటీ చైర్మన్ హనుమంతరావుకు రాఖీ కడుతున్న సోదరి



ఇల్లెందురూరల్: తిలక్‌నగర్‌లో



జూలూరుపాడులో చిన్నారులు..

'సెల్ఫీ విత్ రాఖీ'కి అనూహ్య స్పందన

సోదర బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు ఆడపడుచులు పుట్టింటికి రావడంతో పల్లె, పట్టణాలు కళకళలాడాయి. కాగా, సాక్షి ఆధ్వర్యంలో సెల్ఫీ విత్ రాఖీ కార్యక్రమం చేపట్టగా అనూహ్య స్పందన లభించింది. అందులో ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తున్నాం.



కృష్ణ, లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్



కొమ్ము విశ్వేష్, వెనిషా రామవరం



బి.అఖిల్, ఐశ్వర్య జూలురుపాడులో...



శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం కూలీలైన్



ఆరాధ్య, ప్రిన్స్‌జై, పాల్వంచ



సతీష్, శ్రావ్య, చుంచుపల్లి



ఈశ్వర్, కొత్తగూడెం



వంశీకృష్ణ, కొత్తగూడెం



టేకులపల్లి: మాజీ కౌన్సిలర్లు, నాయకులు



అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సూపర్‌బజార్(కొత్తగూడెం): విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ కొత్తగూడెం ఏడీఈ హేమచంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు గొల్లగూడెం, బస్టాండ్, బర్లీఫీట్, బర్మాక్యాంప్, విద్యానగర్ కాలనీ, రాంనగర్, రామాంజనేయకాలనీ, వెంకటేశ్వరకాలనీ, గాంధీ కాలనీ, వికలాంగుల కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



మల్లేష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

కొత్తగూడెంటౌన్: యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఈ నెల 2వ తేదీ నుంచి 7 వరకు కేరళలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించిన మల్లేష్ యాదవ్‌ను క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే జీవితంలో రాణిస్తారని చెప్పారు. పవర్‌హౌస్ జిమ్ నిర్వాహకుడు, కోచ్ షమియుద్దీన్, న్యాయవాది కామేష్, వై.సుబ్రమణ్యం, ఎలక్ట్రిక్ ఏడీ రవి, లారెన్స్, పాషా, పార్థు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



గాయపడిన కృష్ణ

ఇల్లెందురూరల్: మండలంలోని మామిడిగుండాల గ్రామపంచాయతీకి చెందిన తుడుందెబ్బ నేత ఈసం కృష్ణ శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు బైక్‌పై ఇల్లెందుకు బయలుదేరిన ఆయన మార్గమధ్యలో ఆటోను క్రాస్ చేసి వెళ్తుంగా వెనుక నుంచి వస్తున్న కారు ఆటోను, ఆటో కృష్ణ నడుపుతున్న బైక్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన కృష్ణను స్థానికులు ఇల్లెందు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం ఖమ్మానికి సిఫారసు చేశారు.

పల్లెల్లో రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సుజాతనగర్: గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతీరాజ్ రోడ్ల శాఖ రూ.1.80 కోట్ల నిధులతో బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందన్నారు. రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నియోజకవర్గంలో 8.50 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్లు తాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటి వరకు 80 శాతం మేర పనులు పూర్తి కాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉన్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధి సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కొమారి హన్మంతరావు, భూక్యా దస్రు, జక్కుల రాములు, టి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన



మంత్రి పొంగులేటికి రాఖీ కడుతున్న పెద్దమ్మగుడి డైరెక్టర్ రమ్య

పాల్వంచ: రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పాల్వంచలో పర్యటించారు. న్యాయవాది తుమ్మల శివారెడ్డి – సీతా కళ్యాణిల కుమారుడు డాక్టర్ అమరేందర్‌రెడ్డి– డాక్టర్ వినీతల వివాహం సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన గట్టాయిగూడెంకు వాసి మాజీ ఆర్మీ సోల్జర్ జరబన సుధాకర్, సీతారాంపట్నం వాసి రిటైర్డ్ కేటీపీఎస్ ఉద్యోగి మేదరమెట్ల వెంకటేశ్వరరావు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, ఊకంటి గోపాలరావు, కంచర్ల చంద్రశేఖర్‌రావు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కేటీపీఎస్ గెస్ట్ హౌజ్ వద్ద మంత్రికి పెద్దమ్మగుడి డైరెక్టర్ సందుపట్ల రమ్య, పలువురు మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడండి..



రక్తదాన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు

కొత్తగూడెంఅర్బన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం, రాఖీ పౌర్ణమి సందర్భంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జె.బాలు మాట్లాడుతూ.. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, అలాగే రక్తగ్రహీత కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి కనీసం ముగ్గురు రక్తం డొనేట్ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఒకరు మరొకరి ప్రాణం కాపాడేందుకు రక్తదానం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణులు, వ్యాధిగ్రస్తులు పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అటువంటి వారిపై సేవా దృక్పథంతో మెలగాలన్నారు. రక్తాదానం చేసిన వారిలో జర్నలిస్టులు బానోత్ వీరు, ఆదాబ్ శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో లగడపాటి రమేష్‌చంద్, తారక రామారావు, బానోతు రాందాస్‌నాయక్, ఉపాధ్యాయులు బాలు, భరత్ పాల్గొన్నారు.

పూసపల్లిలో భారీ వర్షం



విరిగిన విద్యుత్ స్తంభం

ఇల్లెందురూరల్: తిలక్‌నగర్ గ్రామపంచాయతీ పూసపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలు బలంగా ఉండటంతో గ్రామంలోని సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభం, పంట చేలోని మరో విద్యుత్ స్తంభం నేలకూలాయి. దీనికితోడు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మొక్కజొన్న భారీగా నేలవాలింది. స్తంభాలు నేలకూలిన విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో అధికారులు వెంటనే అప్రమత్తమై పునరుద్ధరణ పనులు చేపట్టారు.

ఆదివాసీలతోనే అడవులకు రక్షణ



పాల్వంచరూరల్: పాతసూరారంలో కుమురంభీమ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజనులు, రాజకీయ, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంఘం జెండా ఆవిష్కరించి, కుమురంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. అనాదిగా ఆదివాసీలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని, వేడుకలతో అభివృద్ధి సాధించలేరని, విద్యతోటే అభివృద్ధి సాధించగలుగుతారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను నిలిపివేయాలని కోరారు. అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలే అడవులు, ప్రకృతి ప్రేమికులు, అడవులను సంరక్షణ చేసేది కూడా ఆదివాసీ గిరిజనులే అన్నారు. కుమురంభీమ్ జల్ – జంగిల్ – జమీన్ అనే నినాదాంతో అడవి బిడ్డలను ఐక్యం చేశారని కొనియాడారు. ఆదివాసీలు ఎన్నో పోరాటాల ఫలితంగా ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిందన్నారు. తెలంగాణలో పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య, జీఎం కృష్ణయ్య, డీఎస్పీ చంద్రభాను, సీఐ సురేశ్



సూపర్‌బజార్(కొత్తగూడెం): నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



పాల్వంచ: బస్టాండ్ వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



టేకులపల్లి: బోడు గ్రామంలో నివాళులర్పిస్తున్న సీఐ, ఎస్‌ఐలు, ఆదివాసీ నాయకులు



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



జూలూరుపాడు: పడమటనర్సాపురంలో..



టేకులపల్లి: కొప్పురాయి లక్ష్మీపురంలో..



ఇల్లెందురూరల్: ఆదివాసీ మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను సన్మానిస్తున్న ఎస్సై నాగుల్‌మీరా



జూలూరుపాడులో నివాళులర్పిస్తున్న మాస్‌లైన్ నాయకులు